



“నీకు కోదండరామయ్యగారు తెలుసుగా” అని అడగ్గానే రాజశేఖరం పెదవి విరిచాడు. “అబ్బో, ఆయనెక్కడ! రాకాసిపీనుగ. గడ్డిమేటి దగ్గర కుక్క!” అన్నాడు.

“అంటే, డబ్బు తిండా?” అనడిగేను.

“అతనా? డబ్బా? తను తిండు, ఒకళ్ళి తిన్నియ్యడు. నే చెప్పేనుగా, గడ్డిమేటి దగ్గిర కుక్కని!”

“మరెలాగ?” అని తెల్లమొహం వేసేను.

“ఇంతకీ యేమిటిపని, నీ కతన్తో?” అనడిగాడు రాజశేఖరం.

‘నువ్వేం ఆర్చేవాడివా తీర్చేవాడివా?’ అనుకున్నాను. అతను వినడని తెలిసేక చెప్పడానికి ఇష్టం గావటంలేదు.

అయినా నా బాధ వదల్లేదు. కోదండ రామయ్యగారు తల్చుకుంటే నేను తల పెట్టిన పని పూర్తవుతుంది. నా జీవితమే మారిపోవచ్చు, దాంతో. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన తప్ప మరెవ్వరూ నాకాపాటి సాయం చెయ్యలేరు.

బతకడంలేదా అంటే-బతుకుతున్నాను. ఇంతకన్నా బాగా బతకాలని కోరుకోడం నేరం కాదుకదా. ఇంతకీ నే నెవరికీ అన్యాయం చెయ్యక్కర్లేదు.

“ఏమిటి చెబుదూ, ఆయన్తో పని!” అని రాజశేఖరం కాఫీ కప్పు కిందబెట్టి మళ్లీ అడిగేడు.

“చెప్తా!” అని కాసేపాగి మొదలు పెట్టాను.

“మా నాన్నగారు రాజకీయబాధితుడు కదా. రెండుసార్లు జేయిలుకు వెళ్ళేరు. ఉప్పు సత్యాగ్రహమప్పుడో మాటూ, క్విట్టిండియా మూమెంటప్పుడోమాటూనూ. సరే, స్వతంత్రం వొచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం యేర్పడింది. ఆ స్తంతా కాంగ్రెస్ కిచ్చేసిం తరవాత జైలుకెళ్ళి పోడం తప్ప మా నాన్నగారు మా కుటుంబాని కేమీ వుపకారం చెయ్యలేదు. స్కూలుఫయినల్ పేసై నేను పంధొమ్మిది వందల నలభయ్యేనిమిదిలో ఇదుగో, ఈ గుమస్తా వుద్యోగంలో చేరేను. రెండు మూడుసార్లు మా నాన్నగార్ని బతిమాలేను. రాజకీయబాధితులకి భూములిస్తున్నారుట, అప్లికేషనుపెట్టండి పోనీ యవర్నైనా ఆశ్రయించి కొంతభూమి సంపాదిద్దాం అని. ఒరే, నాకు తిండి పెట్టానికి నీకు బరువైతే అరవిందాశ్రమానికో అరుణాచెలానికో వెళ్ళిపోతానని అన్నారు తప్ప, ఆయన నే చెప్పినట్టు చైలేదు. పైగా పెద్దలందరూ ఆయనికీ బాగా తెలిసినవాళ్లే, ఆయన్తోబాటు జైళ్ళలోవున్న వాళ్లేను. ఇలా అప్లికేషనుపెట్టి అలా, ఎవరైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేచేత ఓ మాట చెప్పిస్తే పనైపోతుంది. అంచేత నాకు ఊరుకోబుద్ధెయ్యలేదు. చివరికి మొన్న అరవయ్యారులో కష్టపడి ఆయన్చేత కాయితం రాయించి, అంతకంటా కష్టపడి ఆఫీసర్ల చుట్టూ కర్ణాలచుట్టూ తిరిగి యలాగో ఆయన పేర పదెకరాలకి వోబంజరుపట్టా సంపాదించేను. కాని అప్పటికే అందరూ మంచి మంచివి ఎంచేసుకున్నారు. మాకు వొట్టి గోతులూ వరకలూ అరణ్యం మిగిలింది. అయితే గుడ్డిలో మెల్లలాగా అటు ఉక్కు ఫాక్టరీ

రావచ్చునీ. ఇటు హైవే ప్లేట్సనీ, మూల జింకు ప్లాంటనీ ఇలా ఏవో వొస్తన్నాయి గనక టవునుకి కాస్త దగ్గిరగానే వున్న ఆ భూమి ఎవరయినా ఇళ్ళ స్తలాలకి కొనేసుకునే అవకాశం వున్నది. అంచేత ఏదేనా సొసైటీచేత మా భూమి కాస్తా కొనిపించేస్తే బావుంటుందని రొండేళ్లగా అడ్డమైనవాళ్ల కాళ్లూ పడుతున్నాను. కుక్కగొడుగుల్లాగ ఊర్నిండా కొంపలు పరేటివు హౌసు బిల్డింగు సొసైటీలే. కాని మా జాగా చూసి యవరూ ముందుకి రాకుండా వున్నారు!"

"పోనీ కొంచెం చదును చేయించలేక పోయేవా?" అనడిగాడు రాజశేఖరం.

"సరేలే. అదే పతకమైతే అమ్ముకొని బతకనా అన్నాడిట ఎవత్తోను. ఆ నేల చదును చెయ్యాలంటే వరసగా రొజ్జెల్లు బుల్డోజరు పని చెయ్యాలి. రోజుకి డెబ్భయిరూపాయలు బుల్డోజరు అద్దె, డ్రైవర్ బేటా పదిరూపాయలు మన చేతికర్చులో పడివేసుకుంటే కనీస పక్షం అయిదువేలు. ఆ మాత్రం పెట్టుబడిపెట్ట గలిస్తే ఇన్నాళ్ళబట్టి ఆ భూమిని కొర్నాది లీడం ఎందుకు? అక్కడో అరెకరం ఇక్కడో అరెకరం సాగే చేద్దును. కాస్త ఫలసాయమేనా కొంపకి చేరేది!

"మరి కోదండరామయ్యగారు మాత్రం మీ భూమి ఎందుక్కొంటాడు?'

"అంటే, ఈయన వో హౌసుబిల్డింగు సొసైటీకి ప్రెసిడెంటు కదా. ఆ సొసైటీలో మెంబర్లు ఎక్కువకాదంవల్ల ఎక్కువ జాగా వొక్కచోట కావాలని ప్రయత్నం చేస్తున్నారు. టవునుకి పదిమైళ్ళలోపుగా ఎవడికీ వొక్కచోట నాకున్నన్ని పదెకరాలు లేదు. అంచేత ఆ సొసైటీపేరని నా భూమి ఆయన కొనిపించి, ఆ గోతులూ వరకలూ అవీ వాళ్ళే పూడ్చుకుంటే, ఏదో బెటరుమెంటు ఛార్జీని గజానికింతా అని మెంబర్లదగ్గిర డబ్బు కట్టించుకోవొచ్చు కదా. ఇంక నా కంటావా, పదెకరాలభూమి కదా. గజానికి రూపాయికిట్టినా నలభయ్యేవి మిదివేలు చేతికొస్తాయి. ఏదో అప్పులన్నీ తీర్చుకుని ఈ వున్నిల్లు తణఖా వీడిపించుకుని మరాపత్తులు కూడా చేయించుకోవొచ్చునని ఆశ. అంచేత, నువ్వాయన దగ్గిర కొన్నాళ్లు పనిచేసేవు కనక, మా కుటుంబాన్ని బాగా యెరిగుండి మా కష్టసుఖాల్ని బాగా తెలిసున్నవాడివి కనక ఆయన్తోచెప్పి ఈ సాయం చేయిస్తావని నీ దగ్గిరికొచ్చేను. మరేం చేస్తావో అంతా నీ చేతుల్లోవున్నది." అని రాజశేఖరం చేతులు పట్టుకున్నాను. "ఇవి చేతులు కావు, కాళ్ళు" అని అందామనుకున్నాను గాని నోర్రాలేదు.

రాజశేఖరం నాలిక కొరుక్కుని తల అడ్డంగా ఆడించేడు.

"ఆయన అందర్లాటివాడూ అయితే నువ్వింతగా చెప్పనే అక్కర్లేదు! కరక్టు మనిషి. దమ్మిడీ లంచం పుచ్చుగోడు. ఉపకారమూలేదు, అపకారమూలేదు. గోదావరి జిల్లాలో గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరుగా పనిచేసి రెండువేలు అప్పుతో బైటపడ్డాడు. రంపచోడవరం ఏజెన్సీలో బి. డి. వో. చేసి నాలుగువేలు అప్పుచేసేడు. ఇద్దరు కూతుళ్లకి పెళ్లిళ్లుచేసి ఎవ్వడేమిచ్చినా వాళ్లకి అంతకంతావేసి ఇచ్చేసేడేగాని ఎవడిదీ కాణీ వుంచుకోలేదు. ఇక్కడికొచ్చి నరవాత ఏడాదిపాటు గవర్నమెంటు సర్వీసులో వున్నా వొక్కడి దగ్గిర వొక్కనయాపైసా కతిగినట్టు దాఖలా లేదు. తండ్రి తాతలు సంపాదించింది తమ్ముళ్లకీ చెల్లెళ్లకీ పంచిపెట్టేసి నిత్యసన్యాసిలా అఘోరిస్తున్నాడు. రాజమండ్రిలో కుటుంబానికేం పంపిస్తున్నాడో ఇక్కడ తనేం కర్చుపెట్టుకుంటున్నాడో అంతా స్వయం కృతం స్వయం పాకం - ఆయనా. నీకు ఉపకారం చెయ్యడం? లాభం లేదు'' అనేశాడు రాజశేఖరం.

"అయితే లాభమే లేదంటావా?"

"ఆ సొసైటీకి ప్రెసిడెంటుగా మరో దెవడున్నా నీకు ఏదో రూపాయి కాకపోతే ముప్పావలైనా యిచ్చి ఆ భూమి సొసైటీ నెత్తిన తగలేసేవాడే. కాని ఈయనలా చెయ్యడు. పయిగా టి. పి. టి. ఆఫీసరు ఆయన్ని బాగా ఎరుగును. ఈ సొసైటీలోని అరవై డెబ్భైమంది మెంబర్లకీ టి. పి. టి. జాగాలు యిప్పించడాని క్కూడా సిద్ధపడతాడు; ఈయన వెళ్ళి అడిగితేను. అంచేత నువ్వు మరోణ్ణెవణ్ణైనా పట్టుకో."

"పోనీ వోమాటు అడిగిచూద్దాం" అన్నాను, గడ్డిపోచంత ఆశతో.

"లాభం లేదన్నానుగా."

"లాభం లేకపోడం నాకిప్పటికి అలవాటే అయిపోయింది. అలాంటప్పుడు అడక్కుండా వొదిలేసేకన్న అడిగే వొదిలేస్తే యేమీ అని!"

"నన్నుకూడా యెందుకు దింపుతావిందులో? నువ్వెళ్ళి అడుగు పోనీ నీకంత యిదిగా వుంటే?"

"అలాక్కాదు. ఉభయపక్షాలూ తెలిసిన వాడివి-కనక నువ్వు అడుగు, నాతరపుని. నీకంతగా ఆయన దగ్గిర మొహమాటమైతే నేనే అడుగుతాను. నువ్వు పక్కన్నిలబడు. నా అదృష్టం ఎలావుంటే అలా జరుగుతుంది."

* * *

"డబ్బంటే నాకు మట్టితో సమానం. తెల్సిందా?" అన్నారు కోదండరామయ్య గారు; గదిలోంచి ఇవతలికి వస్తూనే.

"ఆయ-" అన్నాను.

"రాజశేఖరం మీ గురించి నాకంతా చెప్పేడు. మీ నాన్నగార్ని నేను స్వయముగా ఎరుగుదును కూడానూ" అన్నాడాయన.

"అది మా అదృష్టం."

"నా సంగతికూడా మీకు చెప్పేవుంటాడు మీ ఫ్రెండు. రూలంటే రూలే. నా ముప్ఫయిరెండేళ్ళ సర్వీసులోనూ ఒక్కసారైనా కూడాను రూలుకి ఒక్కయించి అటుగాని ఇటుగాని బెనగలేదు తెల్సిందా?"

"సర్-"

"మీ భూమి మా సొసైటీకి సమంగా సరిపోతుంది. ప్లానుమీద లెక్కేసి చూసుగున్నాం. మా క్కావలసినవి ఐదువందలేసి గజాల జాగాలు నలభయ్యేన్నీ మూడు

వందలేసి గజాలవి యాభయ్యన్నీ వాటి మధ్యని రోడ్లూ పొకపార్కూ అం కావెరసి పదెకరాలు. మీకున్నది తొమ్మిదెకరాల యనభై సెంట్లు అంతేగా!''

''అవునండి.''

''కాని భూమ్మీద చూసేసరికి ఏరుగారి పోయాన్నేను. అంతా వరకలూ గోతు లూనూ. పోసీ మామ్మూలు గోతులూ కావవి. ఇరవయ్యేసడుగుల గోతులు న్నాయి. ఒకచోట పాతికడుగుల గోతులు కూడా వున్నాయి! అసలు మొత్తం ప్లాటంతా కూడా రోడ్డుకి ఆరడుగుల దిగువ నున్నది తెల్సిందా!''

''అయ్యో తెలీకపోడమేంటండి భూమి మాదేగదా!''

''అలాంటి భూమి కొనేసి ఇళ్ళు కట్టు కోండర్రా అని సొసైటీ మెంబర్లకి చెప్ప జెప్పి వాళ్ళని అన్యాయం చెయ్యలేను తెల్సిందా!''

''అలాగేసార్.''

''మీరు పండితారాధ్యుల గౌరీనాథ శాస్త్రిగారబ్బాయి గనక మీతో ఇంతసేపు మాట్లాడు తున్నాను. తెల్సిందా?''

''అయ్.''

''ఉన్నదున్నట్టుగా మీ భూమి తీసేసు కుంటే మా సొసైటీకి అన్యాయం. ఏదో విధంగా తీసుకోగలిగితే మీకు, మీ ద్వారా గౌరీనాథ శాస్త్రిగారికి న్యాయం.''

నమస్కారం చేసేను. ''తమరు వుచి తానుచితాలు తెలిసిన వారు. అనుభజ్ఞులు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకునేటంత నీచుణ్ణి కాదు నేమన్నూ. మీ కెలా సదు పాయం వుంటే అలాగ చేయించండి. మీ రెలాగ సావకాశం చేసుకోమంటే అలాగ చేసుకుంటాను.. మా కుటుంబానికి మేలు చెయ్యండి. మీ ఉపకారం మరిచిపోను'' అన్నాను.

''అంటే'' అన్నాడాయన తీక్షణంగా చూస్తూ.

''అంటే,'' అని నసుగుడు మొద లెట్టాను. చేతులు పిసుక్కుంటున్నాను.

''మీరేమి టనుకుంటున్నారో నా కర్థమై పోయింది'' అన్నాడాయన నిష్కర్షంగా.

''గౌరీనాథ శాస్త్రిగారి కడుపున పుట్టిన వారు మీరు. ఇలాంటి మాట మీ నోటంట వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు నేను.''

''అబ్బే-తమర్ని ఏదో ఉపకారం చెయ్య మని అడిగే వాళ్ళమే గాని మరింతకన్నా ఏ స్తోమతా లేదు బాబుగారూ. కాని కృత జ్ఞతా భారంతో నేను కుంగిపోకుండా-'' అని ఇంకా ప్రతీకవాదంలోనే వున్నాను.

''అదేం కుదర్దు మన దగ్గర. నేచెప్పాను గా! డబ్బు మట్టితో సమానం నాకు. తెల్సిందా! నే చెప్పేది జాగర్తగా వినండి. మా సొసైటీ చేత మీ భూమి కొనిపిస్తాను. కాని ఇలాక్కాదు. మీరు అపో్ సపో్ చేసి, ఆ నేలంతా చదును చేయండి. మీరు ఇప్పుడు గజం రూపాయి కిస్తానంటు న్నారుగా! మరో పావులా కూడా యిప్పి స్తాను. నాలుగైదు వేలల్లో మీకాపని అయి పోతుంది. సొమ్ము మాత్రం మీరనుకున్న దానికి పన్నెండు వేలకి పైగా వస్తుంది. ఏడెనిమిది వేలకి పైగా లాభమేనూ, మీకు! తెల్సిందా?''

''తెలిసిందండి. కానీ పెట్టుబడుంటే ఇన్నాళ్ళెందు కూరుకుంటానండి? ఈ పని ఎప్పుడో చేయించుందును.''

''ఏమో, అదంతా నాకు తెలీదు. మా సొసైటీ మెంబర్లు ఇప్పటికి షేరు కాపిటల్ కాక మేం అనుకున్న నేల ఖరీదులో పావలా వాటా కట్టారు. ఇంకో రెండు మూడు నెలల్లో పూర్తి డబ్బు కట్టేస్తారు. ఈ లోపుగా మీరు మీ భూమిని లెవెల్ చేయిం చాలా సరి. లేదా మీ భూమికి అవతల అర మైలు దూరంలో పొక చిట్టడవి వున్నది. నేపాళం మొక్కల్తోటి. డాబా గార్డెన్స్‌లో వున్న ఎడ్వకేటు శేషగిర్రావు బావమరిది గారిది ఆ జాగా. అది యథాతథంగా గజం రెండు రూపాయల్నర చెబుతున్నారను కోండి; అది ఖాయం చేసుకుంటాం! తెల్సిందా?''

అలా అంటూ ఆయన నన్ను పరం దాలో వదిలేసి గదిలోకి వెళ్లిపోయారు.


ఆయన చెప్పినట్టు చెయ్యాలంటే ఆ భూమి అమ్మినా కాదు; నా తలకాయ అమ్మినా కాదు!

* * *

పది రోజుల తరవాత పొనాడు నేను ఆఫీసునించి ఇంటికి వెళిపోతూవుంటే ఎదురుగుండా జీపులో వెళిపోతూ కనిపిం చారు కోదండరామయ్యగారు.

''నమస్తే.'' అన్నట్టు నేను కుడి చెయ్యి ఆయనవేపు ఆడించేను. ఆయన చూడనట్టు ఊరుకున్నారు.

చూసీ కూడా చూడనట్టూరుకున్నారే అని బాధపడుతూ వెనక్కి తిరిగి చూశాను.



అల్లంతదూరాన జీపు ఆగింది.

రమ్మని చెయ్యూపారాయన


వెళ్ళాను.

ఆయన ఈ లోపుగా జీపుదిగి రోడ్డుకి ఇవతలి వేపుకి వచ్చేశారు.

"ఏం చేసేరు, మీ భూమిమాట?" అని ఆయనే అడిగారు.

"ఏం చెయ్యగలన్సార్? అశక్తుణ్ణి. ఏదో రెండు పూట్లా ఇంత తింటేస్తూ చొక్కాలాగూ కట్టుకు తిరుగుతున్నానన్న మాటేగాని భూమి మరమ్మత్తు చేయించాలంటే నా వశమా?" అన్నాను.

ఉన్నకాడికి ఇల్లు తణఖాలో వుంది.




తణఖా విడిపించుకోగల్నని ఆశలేక మరమ్మత్తులు కూడా దండగని చేయించుకోడం మానేసి ఎండా వానా ఇంట్లో పెట్టుకుంటున్నాను. అదీ చెప్పేయ్యాలి వుంది.

"ఊఁ!" అని తల విలువుగ ఆడించారాయన.

"ఇంతకీ ఘటనుండాలి సార్. ఎప్పుడు సంభవించే విపత్సంతోషాలు అప్పుడు సంభవించక మానవు!" అనేశాను.

"తండ్రిగారు రాజకీయవాది కుమారుడుగారు వేదాంతి! బాగానే వుందే" అన్నారాయన, నా వీపుతట్టి.

"తమ చేతులో వున్న ఉపకారం తమరు చేస్తారని ఆశపడ్డానుసార్. ఆశలు నిరాశలయ్యే వేదాంతం పుట్టడం తప్పాండీ? అహాఁ. నేను తమరికంటె అనేకవిధాల చిన్నవాణ్ణి. అడుగుతున్నాను చెప్పండి!" అన్నాను.

"అదేంలేదు లెండి. ఎవరంతటివారు వారూ."

"అదేనండి నేనంటున్నదీనూ, భూమెక్కడికీ పోదు. అందులో ఈ వూళ్లో భూమిరేటు పెరుగుతున్నదేగాని తరగడల్లేదు! ఎప్పటికైనా ఎవరికోరికి అమ్మెయ్యగలను. ఆ ధైర్యం వున్నది. కానీ తమరు ప్రాజ్ఞులూ సమర్థులూ కదా తమద్వారా నాకేదేనా ఉపకారం జరక్కపోదా అని అనుకుని తమర్నాశ్రయించేను. మరి తమరు అన్యథా భావించేరు ఏం చేస్తాం! విపులాచ పృధ్వి అని వూరుకున్నాను."

అన్ని మాట్లంటేనేగాని కపి తీర్లేదు.

"నిన్ననే మా బావమరిది వొకాయన ఢిల్లీ నించి వచ్చారండీ. చవగ్గా దొరికితే వో పదెకరాల మేరకి ఇళ్ళ స్థలాలకి పనికొచ్చే భూముంటే కొంటానంటున్నాడు. ఆయనకి మీ భూమి అమ్మెయ్యగలరేమో కనుక్కుందామని మంచి వుద్దేశంతో మిమ్మల్ని ఆపేను. మీరేమో, మీ భూమి ఆ దిక్కుపాల్ని సొసయిటీకి నేను కొన్లేదని నాదే తప్పయినట్టు మీ చిత్తం వొచ్చినట్లు మాట్లాడుతున్నారు!" అన్నాడాయన.

తప్పు తెలుసుకున్నాను.

"తమరిది తప్పని నేనెందుకంటాన్సార్. నా భాగ్యాన్ని నిందించుకుంటున్నానంతే—" అన్నాను. అంత వెంటనే భూమి అమ్మకానికి ఆదుర్దా చూపిస్తే లోకువ కట్టేస్తాడేమోనని—

"మీరు రేపు ఆఫీసుకి సెలవపెట్టేసి పదకొండు గంటలకల్లా మా ఆఫీసుకి రండి. ఆ వేళప్పటికి అతన్నీ అక్కడికి రమ్మంటాను. వీలుంటే వోమాటు జీపులో వెళ్ళి జాగా కూడా చూసేస్తాడు. అతనికే మాత్రం నచ్చినా రేపే పురోణి రాసేసుకో వచ్చును. అతను ఇరవై నాలుగో తారీఖుని బయల్దేరి ఢిల్లీ వెళిపోతున్నాడు. ఇది జరిగినా జరక్కపోయినా అతను ఈ అర్రోజుల్లోనూ వోసారి కాకినాడ వెళ్లాలి. అక్కణ్ణించి మా వాళ్ళని చూడ్డానికి వోసారి రాజమండ్రీ వెళ్ళాలి. ఇంకా కొన్ని పన్లు చక్కబెట్టుకోవాలి! —తెల్సిందా?"

"సరేలెండి. ఎలా అయితే అలాగే అవుతుంది. తమరు రమ్మంటే నేను రాకుండా వుండగల్నా? పనికేం వుంది లెండి; అవుతే అవుతుంది లేకపోతే లేదు. ఒకరోజు శెలవేకదా దండగ!"

* * *

పదిహేను రోజులయింది.

నా భూమి కోదండరామయ్యగారి ద్వారా అమ్మకానికి ఏర్పాటయింది. పురోణి రాసుకున్నాం. కాని ఈ వ్యవహారంలో కొన్ని తిరకాసులు బైట పడ్డాయి. ఎకరం అయిదువేలకి బేరం సెటిలయింది.

పురోణి రిజిస్టరు చేసిననాడు పదివేలు నగదు నాకిచ్చేటట్టు ఒప్పందం, రిజిస్ట్రేషన్ అయ్యేసరికి మధ్యాన్నం మూడయింది. మూడున్నరకి పదివేలు నా చేతుల్లో పడ్డాయి.

సాయింకాలం నాలుగున్నరకి కోదండరామయ్యగారు జీపు తీసుకుని మా ఇంటికి వచ్చేరు.

వారి అల్లుడుగారు "జావా" మోటర్ సైకిల్‌కోసం కొన్నాళ్ళక్రితం ఒక షాపులో

అప్లికేషన్ రిజిస్టర్ చేసేరుట. అది డెలివరీకి సిద్ధంగా వుందిట. అది రిలీజ్ చేయడానికి సాయం అడిగారు.

షాపు యజమాని నాతో చదువుకున్నాడు. అతనితో చెప్పి తొందరగా పని పూర్తి చేయించడం అని నేను భావించాను-కాని అలాకాదు. మోటార్ సైకిల్ కొనడానికి నగదు కావాలన్నారు.

ఇంకో పదిహేను రోజుల గడిస్తే నాకు మరో నలభై వేలు వారే ఇస్తారు. నా గోతుల భూమి అనుకోకుండా ఆయన ద్వారా అమ్మకం అవుతోంది. వారికి కృతజ్ఞత చూపించాలికదా అని నేను ఇదట్నించీ అనుకుంటూనే వున్నాను.

నాకు ఖర్చులు వెంటనే తెలీకపోలేదు. నేను మా చెల్లెల్ని దర్శి పెళ్ళికి, రెండేళ్ల క్రితం హోమాటు, పధ్నాలుగేళ్ళ క్రితం హోమాటూ దాదాపు ఎనిమిదివేల రూపాయలు అప్పు చేసి వున్నాను. వాటిమీద వడ్డీలు దాదాపు వాలుగువేలదాకా పేరుకుని వున్నాయి. ఆ రాత్రే వెళ్లి ఒక పద్దు సెటిల్ చేసేద్దామనుకున్నాను. క్రయ చీటీ రిజిష్టరయినప్పుడు మిగతాది సెటిల్ చేసి, ఇంటి తనఖా బాపతు అసలూ వడ్డీ పాతికవేలు కట్టేసి హాయిగా ఊపిరి పీల్చుకోవచ్చుగదా అని అనుకున్నాను.

విశాఖపట్నం వింఠా "అప్పు"లే ఈ ఎగుడు దిగుళ్ల జీవితంలో అప్పులన్నీ తీరిపోతే 'జీవిత సార్థవాహము విచిత్ర గతిన్ పయనించుట మాని' సాఫీగా సాగిపోతుందని అనుకున్నాను.

మోటార్ సైకిల్‌కి దాదాపు ఆరువేల అయిదువందలు అయ్యాయి మిగిలిన సొమ్ముకూడా ఇవ్వండి; మరింత తరవాత చూసుకుందామని, మధ్యాన్నం నా కప్ప చెప్పిన చేత్తోటే రాత్రి పదిహేలూ పట్టుకుపోయేరు కోదండరామయ్యగారు.

భూమి కోదండరామయ్యగారి బావమరిదిగారే కొన్నప్పటికీ, ఆయన పేర కొనడం లేదు. కోదండరామయ్యగారి బావమరిది సెంట్రల్ గవర్నమెంట్లో వాణిజ్య పరిశ్రమల శాఖలో ఉన్నతోద్యోగి. "వాడు చాలా దుర్మార్గుడు. పచ్చి నెత్తురు పీల్చే రాక్షసుడు. ఎన్నో వెధవ పనులు చేస్తాడు. కుడిచేతికి తెలీకుండా యడం చేత్తో డబ్బు పుచ్చుకుంటాడు. ఎడం చేతికి తెలీకుండా కుడిచేత్తో ఆర్డర్స్ వేస్తాడు. వెధవ దగ్గిర బోలెంత బ్లాక్మనీ వుంది. దాచుకోలేక చస్తున్నాడు. కూతుళ్ళ పేరా పెళ్లాం పేరా చచ్చి తగలేసి నంత ఆస్తి వుంది. అయినా వాడు భూమి కొంటానంటే నేనెందుకడ్డుపెట్టాలి? కొనుక్కో-మన్నాను చూపించేను. మీకూ ఉపకారం జరుగుతుంది. మీకు సరదా తీర్తుంది. వాడికి దురదా తీర్తుంది. వాడి దగ్గిర బ్లాక్మనీ వుంది గనకనే మీరు గజం రూపాయని అంటున్నా ఎకరానికి ఐదు వేలిస్తేగాని ఇవ్వరని నేనే తలాయించి బేరం పెట్టాను. నా కొక దమ్మిడీ అక్కర్లేదు నా సంగతి మీకు తెలుసుగా డబ్బంటే మట్టితో సమానం నాకు." అన్నారు కోదండరామయ్యగారు.

ఆయన ఎంత మంచివారు కాకపోతే నాకీ ఉపకారం చేస్తారు? పైగా నేను నడిచి వెళిపోతూ వుంటే ఆయన నా కోసం జీపు ఆపి, నాకీ శుభవార్త చెప్పారు.


చెప్పొచ్చే దేమిటంటే ఈ జాగా, కోదండరామయ్యగారి బావమరిది, తన అక్కగారి పేర అనగా కోదండరామయ్యగారి భార్యపేర కొనడానికి యేర్పాటు.

అయినా ఎవరు కొంటే నాకేం పోయింది అనుకున్నాను—

అయితే.

పురోణీ రిజిష్టరయిన పదిరోజుల్లో వొక విశేషం జరిగింది.

నా భూమిలో-ఇంకా నా భూమేమిటి? నేనమ్మేస్తున్న భూమిలో గోతులూ వరకలూ వుండేవి కదా. అవి కప్పెయ్యడానికి రోజుకి యాభై లారీల చొప్పున మట్టి రవాణా అవుతోంది. ఇంత భారీ ఎత్తున మట్టిని రవాణా చేస్తున్నారంటే ఇది కోదండరామయ్యగారి ప్రతిభ అవడానికి వీల్లేదు. పురోణీలో ఈ భూమిమీద ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలయినా వారి స్వంత బాధ్యత మీద చేపట్టడానికి వారికి అధికారం వున్నట్టు రాసుకున్నాం. అనుకున్న నాటికి క్రయచీటీ రిజిష్టర్ కాకపోతే ఆయా అభివృద్ధులతోబాటు, నా భూమి నాకు దాఖలు పరేటట్టుగాను. పురోణీలో రాసుకున్నాం.



*   *   *


మళ్లా నెల్లాళ్ళు గడిచాయి. రామకృష్ణదాసు కాఫీ హోటల్లో కనబడ్డాడు. వాడిప్పుడు అదేదో ఫ్లొట్సమ్ అండ్ జెట్సమ్ కంపెనీకి బిజినెస్ మేనేజరు. వాడూ నేనూ చిన్నప్పుడు హాకీ ఒకే టీమ్‌లో ఆడుతుండే వాళ్ళం. ఓ సారి కార్నర్‌షాటు కొట్టే ఛాన్సు వాడికి దొరికింది. రైట్ కార్నరు నించి కొట్టాలన్న మాట. రెండు టీముల

వాళ్ల నవ్వెన్నుతో ఎదురు చూస్తున్నాం. నేను టీమ్ కాప్టెన్‌ని. అంపైర విజిల్ ఇవ్వగానే షాటు కొట్టాడు. ఆ కొట్టడంలో పెద్ద ఫ్లా వుంది. గోల్ అయింది. ప్రేక్షకుల్లో పెద్ద కల్లోలం రేగింది. అంతే నా టీమ్‌లో ప్లేయర్ కేవలం ఒక గోల్ కోసం రాంగ్ షాటు కొడతాడని నేననుకోలేదు. గోలవగానే పొజిషన్ను మార్చుకుంటూ ఫీల్డులోకి అందరం దిగుతున్నాం. వెటకారంగా నవ్వుకుంటూ దాసు నావేపొచ్చాడు. ఫౌల్‌షాటు కొట్టాడని నాకు మంటగా వుంది. అంపైరు చూడకపోయినా తెలివిగల ప్రేక్షకులయినా చూశరా? మా టీమ్‌కి చెడ్డపేరు రాదా? అని బాధ పడుతూ నేనేం చేశానో నాకే తెలీదు. దాసుగాడు ఫీల్డ్‌లో బోర్లా పడ్డాడు. గేమ్ ఆగిపోయింది. అంపైరూ ప్లేయర్సూ కొంతమంది ప్రేక్షకులూ మూగారు, ఏమయిందేమయిందంటూను.

"కొడ్తావురా లమ్డీకీ-" అంటూ లేచి నా మీద కలియబడ్డాడు దాసుగాడు.

ఇద్దరు ముగ్గురు మనుషులు గబుక్కున వాణ్ణి పట్టుకుని దూరంగా లాగేరు.

ఐదు నిముషాల్లో గేము స్టార్టయింది. అమ్పైరు ఏదో సంధు చేసుకొని నాతో విడిగా మాట్లాడగలిగేడు. "ఫవుల్‌షాటు కొట్టేడు అందుకేగా" అన్నాడు. అవునన్నాను. వాడి జోలికి పోకుండా వుండవలసింది. మా కాని వెంవ. వొంటరిగా



ఈకథ మీసాలున్న వాళ్లకే అంకితం!!!!!!

చూసేప్పుడో నిన్ను తన్నగల్డు జాగ్రత్తగా వుండు" అంటూ వెనక్కి నడుచుకుంటూ విజిలూదుకుంటూ వెళ్ళిపోయాడు.

సర్వీసులో చేరాక అక్కడా ఇక్కడా నౌకరీలో వుండడాన్ని వాడూ నేను. బాగా పెద్ద వాళ్ళం అయ్యేదాకా వొకవూళ్లో వుండడం తటస్థ పళ్లేదు. ఆ వేడి మీద కొన్నాళ్ళు వొకే వూళ్లో వుండడం సంభవిస్తే అంపైరు మేష్ట్రు చెప్పినట్టు దాసు గాడు నన్ను ఎక్కడో వొకచోట వొక్కణ్ణే చేసి తన్నేసి పోనేమోగానీ, నేనావేళ వాడి క్కొట్టిన దెబ్బకి, వాడు ఎదురు దెబ్బ తియ్యనే లేదు, నాటికీ, నేటికీ-చాలారోజుల్తరవాత వాడూ నేనూ ఈ కాఫీ హోటల్లో కలిశాం.

"నీ బంజరుభూమి అమ్మేసేవుటగా" అని పలకరించేడు.

"ఆ - " అన్నాను కొంచెం గర్వం కూడా కల్సిన సంతోషంతోటి.

"నీ కేమాత్రం వేసేడు టోపీ?" అని చిర్నవ్వుతో అడిగాడు మళ్ళీనీ.

"టోపీ యేమిటి?" అన్నాను.

"నువ్వు నీభూమి రిటైర్డు డిప్టీ కలక్టరు కోదండరామయ్య క్కాదూ అమ్మిందీ?" అన్నాడు.

"అవుననుకో-వాళ్ళ బావమరిది ఇతని పెళ్ళాంపేరిట కొన్నాడు. అందులో తప్పేమున్నదీ? నే నెవడికేనా అమ్మవలసిందే కదా" అన్నాను.

"అదే అదే దాంట్లోనే. నీ కేమాత్రానికి వేసేడు టోపీ అనడుగుతున్నాను."

బహుశా కోదండరామయ్య నాదగ్గిర జావా మోటర్‌సైకిల్‌కి తీసుకున్నదీ, ఆ రాత్రి తీసుకున్న డబ్బు ఇవ్వకపోవచ్చునని నాకు తట్టకపోలేదు. కానీ, ఈ కూపీలన్నీ వీడికెందుకూ? అందులోనూ పల్లిగ్గా అడుగుతున్నాడు-వాడు చిన్నప్పుడు నాచేత దెబ్బ తిన్నప్పుడెలా బాధపడ్డాడో ఇప్పుడర్థమవుతోంది.

"ఏం నీ కేమైనా వేసేడా యేమిటి టోపీ?" అన్నాను.

వాడు పెద్దనవ్వు నవ్వేడు. ఆ నవ్వు చూసినవాళ్లు వీడే కోదండరామయ్య. టోపీ వేసేడని అనుకోడానికి అవకాశం ఉంది.

"నాకు టోపీ వెయ్యబట్టే కదా నీ గురించి అడుగుతున్నాను!" అన్నాడు దాసుగాడు దర్పంగాను.

నువ్వేమనుకుని మాట్లాడుతున్నావో గాని కోదండరామయ్యగారంత సత్పురుషుడు ఆయనేగాని మరోడు ఆ డిపార్టుమెంట్లో వుండడు. డబ్బంటే ఆయనకి మట్టితో సమానం తెలుసా? అన్నాను జోరుగా.

"ఓహోహోహో!" అన్నాడు దాసుగాడు తల వెటకారంగా ఆడిస్తూ అరచెయ్యి పైకెత్తేసి" ఏం యిలవైనమాట వింటున్నాం" అనికూడా అన్నాడు బోలెడు యాక్షన్ చేసేస్తూ.

ఆతరవాత దాసుగాడు చెప్పిన కథవిని నేను తెల్లాతితెల్లబోయాను.

మొట్టమొదట నేను కోదండరామయ్యగారి దగ్గరికి వెళ్ళిందానికీ, తరవాత రోడ్డు మీద ఆయన జీపు ఆపి నన్ను పిల్చిందానికీ మధ్య వొక విశేషం జరిగింది-

రామకృష్ణ దాసుగాడు బిజినెస్ మేనేజరుగా పనిచేస్తున్న ఫ్లాట్సమ్ అండ్ జెట్సమ్ కంపెనీ, ఒక పెద్ద ఎస్టేటుదారుల భూమిలో లీజు పద్ధతిమీద వుంది. ఆ ఎస్టేటుకి కోదండరామయ్యగారు ఛీఫ్ ఎడ్వైజరుగా పనిచేస్తున్నారు, రిటయిరయిన మర్నాటినుంచీను. కంపెనీవాళ్ళు మాకింకా

# డబ్బు గడించే విధానాలు

గుత్తుల భాస్కరరావు

జీతాలు చాలక జుట్టు పీక్కునే వాళ్ళలో లక్ష్మీపతి ఒకడు. అతనిది పెద్ద కుటుంబమేమీ కాదు. ఎర్ర త్రికోణం - కోరినట్టు ఇద్దరే ఇద్దరు పిల్లలు. జీతం చూస్తే పదిరోజులతో మటుమాయమై పోతుంది. దానిక్కారణం ధరలనే పందెపు గుర్రాల దౌడు క్రింద బ్రతగ్గలిగే శక్తి నానాటికీ క్షీణమయిపోతుంది - రేవు - రేవుకీ ముడుచుకుపోయే బట్టలా.

పై సంపాదన కోసం లక్ష్మీపతి ప్రణాళికల మీద ప్రణాళికలు తలపెట్టి_ ఆచరణలో పెట్టలేకపోయాడు. విడి ఆకులు తెచ్చి భార్య ముందు పడేసి విస్తళ్ళు కుట్టించాలని, కుట్టుపని నేర్పించి భార్యచేత మిషను కుట్టించాలని, తను ఏదైనా బ్రాకెట్ కంపెనీలో రాత్రి గుమాస్తాగా చేరాలని... ఎన్నో చెయ్యాలనుకుని... ఎంతో కొంత సంపాదించాలనుకుని... ఏమీ చెయ్యలేకపోయాడు. అందుకే అతని భార్య చెప్తుంటుంది__ 'జీతక్కువ... భ్రమ ఎక్కువ' అని.

ఇలాంటి లక్ష్మీపతి ఒకనాడు_ 'డబ్బు గడించే విధానాలు' అనే పుస్తకం తాలూకు ఆకర్షణీయమైన ప్రకటన చూశాడు. తీరిక సమయాల్లో అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చుట. ఉద్యోగస్తులకీ... నిరుద్యోగులకీ... ఎవరికైనాసరే తేలిగ్గా డబ్బు సంపాదించే నేర్పు వస్తుందట. ముఖ్యంగా మధ్యతరగతి వాళ్ళకు కల్పతరువట. పుస్తకం ఖరీదు ఐయిదు రూపాయలట. పోస్టేజి అదనమట_ ఇదీ ప్రకటన సారాంశం.

ఆ రోజు పదిహేనో తారీకు గాబట్టి లక్ష్మీపతి పుస్తకం కొని చదివే స్తోమత కోల్పోయాడు. అదృష్టం వెతుక్కుంటూ వచ్చే దశ అని అతను భావించాడు గాబట్టి_ పెన్సిల్ కోసం పక్క గుమస్తా సొరుగు లాగితే అందులో పెట్టొచ్చినట్టు కనిపించింది_ ఆ పుస్తకం. లక్ష్మీపతి కళ్ళు మెరిసాయి. 'బ్రదర్ ఒక్కసారి' అంటూ తీసుకున్నాడు. పక్క గుమస్తా... అదే లోన్స్ క్లర్క్ 'ఈ పుస్తకం నీకెందుకు' అని ఆశ్చర్యం, ఎగతాళి, నవ్వు వెలిబుచ్చాడు. నిజానికి లోన్స్ క్లర్క్కి పై సంపాదన అవసరంలేదు. క్రింద సంపాదన చాలు.

లక్ష్మీపతి ఫైళ్ళమధ్య పెట్టుకొని ఒక్క బిగిలో ఆసాంతం చదివాడు. ఆ పుస్తకంలో_ స్నోలు, పౌడర్లు, సబ్బులు, వాసన నూనెలు, సెంట్లు, సిరాలు, పళ్ళపొళ్ళు, చిన్న చిన్న మందులు ఇలా రకరకాల వస్తువులు తయారుచేసే విధానాలు ఉన్నాయి. లక్ష్మీపతి మనసు పరిపరి విధాల పోయింది. "ఏది లాభసాటి" అని. పుస్తకం మూసి అట్టవెనుక ఫోటో చూసి విస్తుపోయాడు. అది ఎవరో కాదు. హైస్కూల్లో అతని క్లాసు టీచరు. రంగనాథం మాస్టారు. లక్ష్మీపతి ఆయనకి ప్రియతమ శిష్యుడు. హైస్కూలు వదిలినతరువాత ఆయన విషయం తనకి తెలీదు. తన చరిత్ర ఆయనకి తెలియదు. ఫోటో క్రింద ఆయన ఆ రంగంలో చాలా అనుభవజ్ఞుడని వివరించబడింది. 'రిటైరయింతరువాత అది ఆయన కృషి అన్నమాట' అనుకున్నాడు.

వెంటనే ఆయన్ని కల్సుకోవాలని... సలహా తీసుకోవాలని అనుకున్నాడు. ఆఫీసయింతరువాత పుస్తకం పుచ్చుకుని సైకిలు మీద పక్క ఊరికి బయలుదేరాడు మాస్టార్ని కలుసుకోడంకోసం. డబ్బు సంపాదించాలనే తహతహ మూడుమైళ్ళు మూడు నిమిషాల్లో తొక్కించింది.

రంగనాథం మాస్టారు మండువా లోగిట్లో వాలు కుర్చీలో చుట్ట బిగిలో ఉన్నారు. జోడించిన లక్ష్మీపతి చేతులమధ్య ఆ పుస్తకాన్ని చూసి మాస్టారు నవ్వారు. 'కూర్చోరా' అని చాప చూపించారు. 'ఒరే నువ్వు వచ్చింది అందుకన్నమాట. లేకపోతే ఈనాటి మాస్టారితో పనేముంటుంది గనక' అని నిష్ఠూరం పలికారు. లక్ష్మీపతి నొచ్చుకున్నాడు.

రంగనాథం మాస్టారు చుట్టనుసి విదిల్చి మొదలు పెట్టారు. "ఒరే లక్ష్మీపతీ నీకైనా నిజం చెప్పకపోతే ఎలారా? విను. నిజానికి డబ్బు సంపాదించే విధానాలు నాకు తెలియవు. రిటైరయింతరువాత నా జీవితం ఒక క్వశ్చన్ మార్కు అయింది. 'ఎలా బ్రతకాలి' అనేది రోజువారీతలనొప్పి అయింది. లైబ్రరీలో ఆరేడు ఇంగ్లీషు పుస్తకాలుచదివి_ తెలుగులో ఈ పుస్తకం రాశాను. ఆ మూలకాలు కలిపితే సబ్బు తయారవుతుందో_ సున్నం తయారవుతుందో నాకు తెలియదు. ప్రయత్నించి చూడలేదు. నిజం. డబ్బు చేసుకోవాలనే యావ_ పెట్టుబడిగా తీసుకుంటే నాకు బ్రతుకు తెరువు దొరికింది. మొదటి ముద్రణ కాపీలు ఇట్టే ఎగిరిపోయాయి. రెండో ముద్రణకి సిద్ధమయింది ఇదిరా విషయం."

★★★

కొంచెం జాగా కావాలని ఎస్టేటువారిని అడిగారు. లేదన్నారు వీరు. సరేపోనీ మీరు మా కిదివరకిచ్చిన జాగాలో వొక మట్టి గుట్టకూడా వుందికదా. ఆ మట్టిగుట్టని సాఫుచేసి అక్కడ మా కంపెనీ కొత్త కట్టడాలు లేపుకుంటాం అన్నారు. దానికి కూడా ఎస్టేటువారు సరే అన్నారు. కొండ తవ్వగా వొచ్చే రెండు లక్షల ఘనమీటర్ల మట్టి పొయ్యడానికి మీరిదివరకిచ్చిన జాగాలో ఖాళీలేదు కనక, మరేదైనా జాగా చూపించమని వారన్నారు. నా భూమిసంగతి మనస్సులో వుందిగా; అందులో వెయ్యడానికి నన్ను వొప్పిస్తానని ఫ్లాట్సమ్ అండ్ జెట్సమ్ కంపెనీ వారిదగ్గర నెగోషియేషన్ ఛార్జెస్ క్రింద ఐదువేలు వసూలు చేసేడు కోదండరామయ్యగారు-

నాదగ్గిర పదివేలు కాజేశాడుగదా-

ఊరికి దగ్గరగా బెటర్మెంటు ఛార్జెస్తో కలిపి గజం నాలుగు రూపాయల చొప్పున సొసైటీకి కొనడానికి సొసైటీ డైరెక్టర్ల మీటింగులో తీర్మానంచేసి నాకు బేరానికి ఐదువేలిస్తానని నాతోచెప్పి గజం నాలుగు రూపాయల చొప్పున క్రయచీటీ రాయించుకుని, ఈ బేరంలో లక్షనలభై వేలదాకా మిగుల్చుకున్నాడు.

నాదగ్గిర పదివేలు ఫ్లాట్సమ్ అండ్ జెట్సమ్ కంపెనీదగ్గిర ఐదువేలు, సొసైటీ ద్వారా లక్షనలభై వేలు - మొత్తం తన ఉద్యోగం ద్వారా, ఆయన బుద్ధికుశలతా, మా అందరి అవసరాలూ-వీటిమంచి-కేవలము మట్టిలోంచి ఆయన తవ్వితీసినవి లక్షయాభయ్యయిదు వేలు.

కోదండరామయ్యగారు కరక్టుమనిషి.

డబ్బంటే మట్టితో సమానం ఆయనకి.

అవును మరి. డబ్బు మట్టితో సమానంగా చూడగలిగినవాడే మట్టిని డబ్బు చేయగలడు.

***